Assembles Of The Living Elohim (1. Tim 3:15) India Presents............

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
**Postal Regd. No. H/APM/01/2009-2011**
Valid upto 12/2011 Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 50/-**

To :

Editor & Publisher :
Bro. Isaac E. Kusuma
Malikipuram - 533 253
E.G. Dist. (A.P.) India.

Website : www.aotle-india.org
E-mail : satyamunakaiporatam@gmail.com
Office : Ph : 98493 85038

VOLUME : 13 | SIVAN-TAMMUZ 5770 (JUNE 2009) | PAGES:4 | ISSUE 138

**హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

## యషువ ఎవరో నీకు తెలుసా?

**య**షువ అనే హెబ్రీ నామమునకు అర్థం యావె రక్షకుడు (య=యావె, షువ=రక్షకుడు) తోరా ప్రకారంగా రక్షకులు ఎంతమంది అని ఏ యూదుడనైనా మీరు అడిగితే అతను వెంటనే మీకు యెషయా 43:11 చూపించి యావె మాత్రమే రక్షకుడు అంటాడు. తరువాత పది ఆజ్ఞల దగ్గరకు వెళ్ళి ఎలోహీం ఒక్కడే అంటాడు. ఎలోహీం ఒక్కడే, రక్షకుడు ఒక్కడే అయ్యినప్పుడు మరి ఈ రక్షకుల (న్యాయాధి 3:9,15, 2రాజులు 13:5, యెషయా 19:20, ఓబద్యా 1:21) సంగతి ఏమిటి? అని అడిగారనుకోండి. చాలాసేపు తడబడి ప్లేటు (సిద్ధాంతం) మార్చుకొని యావెయే రక్షకుడు, కాని యావె రక్షకులను కూడా పంపించి రక్షించగలడు అని అంటాడు, అనక తప్పదు. ఎందుకంటే తోరాలో (ధర్మశాస్త్రంలో) ఉంది గనుక. యావె రక్షకుడు (యెషయా 43:11, 2సమూ 22:3, కీర్తనలు 106:22, యెషయా 49:26, 60:16, 63:8, హోషేయ 13:4) గనుక మనం గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే యావె రక్షకుడు, అంతేకాదు యావె రక్షకులను పంపువాడు కూడా. యషువ అంటే యావె రక్షకుడు అని ముందే మనం గ్రహించాము గనుక యషువ పుట్టడం ఏమిటి? (లూకా 2:11) పుట్టుక-మరణము అనునది శరీరమునకు మాత్రమే గాని ఆత్మకు కాదు. ఎలోహీం ఆత్మ గనుక, ఆత్మ శరీరమును ధరించుట అను ప్రక్రియనే పుట్టుట అంటారు. ఆత్మశరీరమును విడిపోవుటను మరణము అంటారు. యషువ చెప్పిన మాట చూద్దామా! యోహాను 6:63 చదవండి. శరీరంలో ఉన్న ఆత్మను, జీవమును చూడలేని యూదులు యషువను యావెగా చూడలేక, లేక యషువ అను శరీరములో ఉన్న యావెను చూడలేక అంధులై ఆయనను కేవలం ఒక మనిషి అని, ప్రవక్త అని, ఇక వాళ్ళకు అర్థమైన రీతిగా నిర్వచనములిచ్చారు, పూర్తిగా గుడ్డివాళ్ళయ్యారు. యషువ పంపబడినవాడుగా కొన్ని వాక్యములున్నవి; యషువ తనంతట తానుగా వచ్చినట్లు మరి కొన్ని వాక్యములున్నవి. శారీరకంగా చూచేవారికి పంపబడినవాడు, ఆత్మానుసారంగా చూసేవారికి పరలోకం నుండి దిగివచ్చినవాడు; అందుకే యూదులు సందిగ్ధంలో పడిపోయి కొట్టుకు చచ్చేవారు. యషువ (యావె-రక్షకుడు) వాళ్ళకు పిచ్చి ఎక్కించాడు అందుకే వారు అంధులై ఏమీ కానరాని స్థితిలో పడిపోయారు. యోహాను సువార్త బాగుగా చదవండి. ఈ విషయములు మీకే అర్థం అవుతాయి. ఎలోహీం మనిషిగా అవతారం ఎత్తడం ఏమిటి? అనేది ఇంకొక సందేహం; అసలు ఎలోహీం ఎలా ఉన్నాడు అంటే మనిషి రూపంలోనే ఉన్నాడు ఎందుకంటే ఆయన తన స్వరూపంలో మనిషిని చేసాడు గనుక (ఆది 1:27) అబద్ధం ఆడటం విషయంలో ఆయన మనిషిలాంటి వాడు కాడేమో (సంఖ్యా 23:19) గాని, ఆకారం విషయంలో మాత్రం ఆయన మనిషే (ఫిలిప్పీ 2:7,8) గనుకనే తోరాలో ఎవరికి ఎప్పుడు కనబడినా మనిషిలాగే కనబడ్డాడు. అబ్రహాముకు మనిషివలెనే కనబడ్డాడు ఆది 18:2.

---ఆది యందు ఎలోహీం భూమ్యాకాశములను సృజించెను ఆది 1:1

---ఆదియందు వాక్యము ఉండెను యోహాను 1:1. ఎలోహీం అన్నా వాక్యము అన్నా ఒకటే, ఒక్కరే: ఎలోహీం వేరు, వాక్యము వేరు అనునది దిత్వ, త్రిత్వ సిద్ధాంతపు బోధ. కాని తోరా (ధర్మశాస్త్రం) ఒక్క ఎలోహీం గూర్చి మాత్రమే ఖండితంగా బోధిస్తుంది. పరమతండ్రియైన యావె ఒక్కడే అనుటకు చాలా వాక్యములు లేఖనములలో కలవు. ఉదా: (యోబు 9:8, యెషయా 44:24, నెహెమ్యా 9:6, 2రాజులు 19:15,19, యెషయా 37:16).

-ఆదాము అవ్వలను ఏదేనుతోటలో చూడడానికి వచ్చిన యావె,

-సొదొమ-గొమొఱ్ఱాలను నాశనం చేయడానికి వచ్చిన యావె,

-బాబెలు గోపురమును పడగొట్టడానికి వచ్చిన యావె,

ఇలా చూసుకుంటూ వెళ్ళితే పరమతండ్రియైన యావె అనేకమార్లు భూమిమీదికి వచ్చి వెళ్ళినట్లు మనకు లేఖనములలో కనిపించును. ఇదే విషయాన్ని యషువ యోహాను 3:13లో చెప్తున్నాడు. సామెతలు 30:4 కూడా చదవండి. యషువ అంటే కేవలం కన్యమరియకు పుట్టిన $33^{1/2}$ సం॥ల మనిషి కాదు. ఆయన పరమతండ్రియైన యావె: పురాతన కాలమునుండి శాశ్వతకాలమువరకు ప్రత్యక్షమవుచున్నవాడు (మీకా 5:2) యషువ అను శరీరములో నివశించిన యావె. ఇది అందరికీ అర్థమయ్యే మర్మం కాదు. మత్తయి 11:27, 13:1. పరలోకరాజ్యమర్మములు ఎరుగుట శిష్యులకే తప్ప మిగతా వారికి బయలుపర్చబడలేదు. మత్తయి 13:11, అనేకమంది ప్రవక్తలకు, నీతిమంతులకే అవి బయలుపర్చబడలేనప్పుడు (మత్తయి 13:17) సామాన్యమానవులకు ఏమి అర్థం అవ్వగలవు? తండ్రివేరు – కుమారుడు వేరు అని బోధించే బోధకులను ఒకసారి అడిగాను. ఈ క్రింది వచనములకు అర్థం చెప్పమని : మత్తయి 11:27+లూకా 10:22; ఇంతవరకూ వారు సమాధానం చెప్పలేదు. పోనీ నేను చెప్తాను వింటారా, నమ్ముతారా? అని అడిగితే వినలేదు, వాక్యంలో చూపించినా నమ్మలేదు.

– నేనూ నా తండ్రి యేకమై యున్నాము అని అన్నాడట, – నా తండ్రి నాకంటే గొప్పవాడన్నాడట. అసలు తండ్రి అనే పదము గూడార్థముగా మాట్లాడానని యషువ చెప్తున్న సంగతి వీరికి అవసరం లేదా? యోహాను 16:25,26. వచనములు చదవండి. తండ్రిని చూపించుమని ఫిలిప్పు అడిగినపుడు యషువ చెప్పిన సమాధానం వీరికి అవసరం లేదా? యోహాను 14:8,9. ఒకసారి లేఖనములెరుగని యూదులు యషువను నీ తండ్రి యెక్కడ? అని అడిగారు. అప్పుడు ఆయన చెప్పిన సమాధానం చూడండి. యోహాను 8:19. మార్కు 9:37, యోహాను 12:44,45, 13:20, 15:23,24, 14:19, 8:19, లూకా 10:16, మత్తయి 10:40 ప్రకారం యషువను చేర్చుకోవడమే ఎలోహీంను చేర్చుకోవడం అవుతుంది. యషువ (యావె రక్షకుడు) ను మించి వేరొక ఎలోహీం లేడు, ఉండడు. వాక్యం సత్యమే గాని, వాక్యసారాంశం మరీ గొప్ప సత్యము గనుక అక్షరార్థమైన వాక్యములు చూడడం కాదు గాని ఆత్మానుసారమైన వాక్యసారాంశం గ్రహించుట మంచిది. యోహాను 17:18, కీర్తనలు 119:160. యషువ అను శరీరంలో యావెను చూడగలిగినవాడే ఆత్మసంబంధి, కాని పక్షమున త్రిత్వము, దిత్వము అను దయ్యపు బోధను నమ్మవలసినదే:

ఒకసారి యషువ వద్దకు ఒకతను వచ్చి సద్బోధకుడా! అని అన్నాడట, అప్పుడు యషువ సద్బోధకుడను నేను కాదు ఎలోహీం అని అన్నాడట: మరి యషువ (యావె – రక్షకుడు) ఎవరట?

ఇంకొక సన్నివేశంలో "నీ ఎలోహీం అయిన యావెను నీవు శోధింపవలదు" అని యషువ సాతానుతో అన్నాడట. కాని అక్కడ శోధింపబడుతున్నది ఎవరు? అది మాత్రం అవసరలెద్దు. ఏకత్వం అంటే ఎలోహీం ఒక్కడే అనునది అర్థం కాని ఏ వ్యక్తికీ యషువ అర్థం కాడు. యషువ కేవలం పాతనిబంధన ప్రవక్తల వంటి ఒకాయన కాడు. సాక్షాత్తు శరీరం ధరించి వచ్చిన యావె. అందుకే ఆకారంలో మనిషిగా కనిపించినా, నీ పాపములు క్షమించబడినవి అని చెప్పడానికి, సముద్రము మీద నడవడానికి, పూర్వము పూర్వికులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా! నేను మీతో చెప్పునదేమనగా అంటూ వ్రాయబడిన తోరాలోని అనేకమైన విషయములను సవరించాడు. తోరా చెప్పిన దానికన్నా లోతైన విషయములను చెప్పి ప్రజలకు బోధించాడు. తన నామములో రక్షణ ఉందని ప్రకటించాడు, తన రక్తంలో పాపక్షమాపణ ఉందని ఋజువుచేసాడు. జరగబోయే అనేక విషయములు ప్రవచించాడు. కాలములు, సమయములు తన అధీనంలో ఉన్నవని బోధించాడు, వాటిని మానవులు తెలుసుకోవడం కష్టం అని బోధించాడు. ఇశ్రాయేలుకి ఎప్పుడు రాజ్యం అనుగ్రహించాలో ఆయనకు మాత్రమే తెలుసు. అ॥కార్య 1:6-7

మెస్సీయ తోరాలో 300-400కు పైగా ప్రవచనములు కలిగియున్నాడు. 39 పుస్తకాలలో మచ్చుకు కొన్నిటిని ఇక్కడ పొందుపరచుచున్నాము. పూర్తి ప్రవచనములు కావలసినవారు మాకు వ్రాయండి.

| **గ్రంథము** | **ఉదాహరణ** | **రిఫరెన్సు** |
|---|---|---|
| ఆదికాండము | స్త్రీ సంతానం, సాతానును చితకకొట్టుట | 3:15 |
| | నిర్దోషమైన రక్తము, పాపము తీసివేయుట | 3:21 |
| | రాజు, యాజకుడు, మెల్కిసెదెకు | 14:18-20 |
| | రక్త బలులకు నిబంధన | 8:20, 15:10 |
| | ఒకని కొరకు వేరొకరు బలియవ్వుట | 22:13 |
| | మెస్సీయ రాజ్యము వచ్చుట | 49:10 |
| నిర్గమకాండము | మోషే వంటి ప్రవక్త | 3వ అధ్యాయము |
| | ప్రధాన యాజకుడు | 28:1 |
| | విజ్ఞాపన చేయువాడు | 30:1 |
| | పస్కా గొఱ్ఱెపిల్ల | 12:1-22 |
| | జీవాహారము | 16:35, 25:30 |
| | లోకానికి వెలుగు | 25:31-40 |
| లేవీయకాండము | బలులు | 1-7 అధ్యాయములు |
| | ప్రధానయాజకుడు | 8-10 అధ్యాయములు |
| | నాజీరు చేయబడిన వాడు | 6:1-8 |
| సంఖ్యాకాండము | బండ | 20:7-10 |
| | ఇశ్రాయేలు రాజు | 24:17 |
| | ఆరు ఆశ్రయపురములు | 35:6-15 |
| ద్వితీయోపదేశకాండము | మోషేకు సూచన | 18:15 |
| యెహోషువ | ఎఱ్ఱని దారము | 2:18,21 |
| | మందసము | 3:6 |
| | సైన్యాధిపతి | 5:13-15 |
| | చేయబడిన వాగ్ధానము | 23:14 |
| న్యాయాధిపతులు | న్యాయాధిపతి | కీర్తనలు 75:7 |
| | రక్షకుడు | యెషయా 45:21 |
| రూతు | విమోచకుడు | 4వ అధ్యాయము |
| 1వ సమూయేలు | ప్రవక్త మరియు యాజకుడు | 3:20 |
| | ఎలోహీం యొక్క రాజు, కాపరి | 16:1,11 |
| 2వ సమూయేలు | శాశ్వతమైన రాజ్యము | 7:13 |
| మొదటి రాజులు | ఏలియా కన్నా గొప్పవాడు | మత్తయి 17:1-5 |
| | సొలొమోను కన్నా గొప్పవాడు | మత్తయి 12:42 |
| రెండవ రాజులు | రాజు, ఆఖరి రాజు | మత్తయి 12:42, ప్రకటన 19:16 |
| 1 దినవృత్తాంతములు | బలులు | 21వ అధ్యాయము |
| 2 దినవృత్తాంతములు | యావె ఆలయం | 3:1 |
| ఎజ్రా | యాజకుడు | 7:11 |
| నెహెమ్యా | ప్రార్థనా వీరులు | 2:1-10, 6:9-14 |
| ఎస్తేరు | విజ్ఞాపనా బలి | 4:16 |
| యోబు | విమోచకుడు | ----- |
| కీర్తనలు | దావీదు వంశము | 110:1 |
| సామెతలు | జ్ఞానము, వివేకము | ----- |
| ప్రసంగి | భూ సంబంధమైన | 2:1-11 |
| | విధేయత | 11:7-12, 12:14 |
| పరమగీతములు | భర్త, భార్య, సమాజము | ప్రకటన 21:22 |
| యెషయా | ఇమ్మానుయేలు | 7:14 |
| | విమోచకుడు | 59:20 |
| | బాధింపబడినవాడు | యెషయా 53వ అధ్యాయము |
| యిర్మియా | ప్రజల కొరకు కన్నీరు కార్చినవాడు | 13:17 |
| విలాపవాక్యములు | దయ | 3:22, 24:29 |
| | విమోచకుడు, న్యాయాధిపతి | 3:58,59 |
| యెహెజ్కేలు | గొఱ్ఱెల కాపరి | 34:11-16 |
| దానియేలు | 4వ వ్యక్తి | 3:25 |
| హోషేయ | ఐగుప్తునుండి వచ్చుట | 11:1 |

***మూడవ పేజీలో చూడండి........***

# క్రొత్త నిబంధన అంటే ఏమిటో తెలియని యూదయ -క్రైస్తవ జనాంగము

క్రైస్తవులమని చెప్పుకుంటూ ఎన్నోఏళ్ళనుండి క్రైస్తవ్యంలో ఉంటున్న బోధకులు, విశ్వాసులు అందరు వారు చేస్తున్న తప్పులను వారు గ్రహించలేని స్థితిలో ఉన్నారు. వీళ్ళ యొక్క అక్రమ ఆచారములను వాక్యము ద్వారా గుర్తించి వీళ్ళకు సత్యవాక్యమును తెలియపరచుచున్నప్పటికీ దానిని గ్రహించే స్థితిలో ఈ క్రైస్తవ లోకము లేకున్నది.

ఎన్నో సంవత్సరములనుండి వాక్యం బోధిస్తున్న బోధకులకు క్రొత్త నిబంధన అంటే ఏమిటో తెలియడంలేదు. కొందరి బోధకులను అసలు క్రొత్త నిబంధన అంటే ఏమిటి? అది ఎక్కడనుండి ఎక్కడివరకు? అని అడిగితే కొందరు క్రొత్త నిబంధన అంటే అది మత్తయి నుండి ప్రకటనల వరకు అని చెప్పుచున్నారు గాని క్రొత్త నిబంధన అంటే ఏమిటో చెప్పలేకపోతున్నారు. మీరు కూడా పరీక్షించుకోండి. క్రొత్త నిబంధన అంటే ఏమిటో తెలియని బోధకులు, విశ్వాసులు ఎందరో ఉన్నారు. ఇది ఎంత అవమానకరమైన విషయమో గమనించండి. అందువలననే రక్షకుడైన యషువ మెస్సీయ ఒక సందర్భములో చెప్పియున్నారు. ఇది “మీరు మీకు తెలియని దానిని ఆరాధించువారు” అని యోహాను 4:22లో వ్రాయబడియున్నది. నేటికి అనేక కోట్లమంది విశ్వాసులకు గాని బోధకులకు గాని క్రొత్తనిబంధన అంటే ఏమిటో తెలియదు. నిజముగా వీళ్ళకు తెలియని దానినే వీళ్ళు గ్రుడ్డిగా బోధిస్తున్నారు. తెలియని దానిని ఆరాధించి వీళ్ళు గ్రుడ్డివారై అనేకమందిని గుంటలో పడవేస్తున్నారు. సత్యమందు ఆసక్తి గలవారలారా! “వారి జోలికి పోకుడి, వారు గ్రుడ్డివారైయుండి గ్రుడ్డివారికి త్రోవచూపువారు. గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి త్రోవచూపినయెడల వారిద్దరు గుంటలో పడుదురు.” మత్తయి 15:14.

దీనిలో వెరైటీ గ్రుడ్డివాళ్ళు కూడా ఉన్నారు. వారు చర్చి ఆఫ్ క్రైస్ట్ (క్రీస్తు సంఘమువారు) వీళ్ళలో కొందరిని మేము క్రొత్త నిబంధన అంటే ఏమిటి అని అడిగినపుడు వాళ్ళ సమాధానం చాలా వింతగా ఉన్నది.

1. ఆదికాండము నుండి నిర్గమకాండము 19వ అధ్యాయము వరకు పితరుల యుగము.
2. నిర్గమకాండము 20వ అధ్యాయము నుండి అపోస్తులులకార్యములు 2వ అధ్యాయము వరకు (ధర్మశాస్త్రము, చరిత్ర, రాజుల యుగము) పాతనిబంధన.
3. అపోస్తులులకార్యములు 2వ అధ్యాయము నుండి ప్రకటనలు చివరి వరకు క్రొత్త నిబంధన.

ఇది క్రీస్తు సంఘమువారు తెలియజేసిన సమాధానము. ఈ యొక్క సమాధానమును అంగీకరించువారు ఎంతమంది ఉన్నారో వాళ్ళు ముందు చెప్పిన గ్రుడ్డివాళ్ళకంటే మరీ అంధులే కదా! ఎందుకంటే పాత నిబంధన అంటే నిర్గమకాండము 20వ అధ్యాయము నుండి అపోస్తులులకార్యములు 1వ అధ్యాయము 26 వచనము వరకు అని వాళ్ళు చెప్పుచున్నారంటే ఎంతటి అజ్ఞానంలో ఉన్నారో తెలుసుకోవచ్చును. వీళ్ళు అందరి కంటే తేటగా చూస్తున్నాము అని అపోహపడుచున్నారు గాని వీళ్ళే పూర్తి గ్రుడ్డివాళ్ళు.

ఇటువంటి వారి కొరకే వాక్యం వ్రాయబడియున్నది. “జీవించుచున్నావన్న పేరు మాత్రమున్నది గాని నీవు మృతుడవే” ప్రకటన 3:1 ఈ మతశాఖ వారు అన్ని మతశాఖలకంటే మాది మేలైన మతశాఖ అని సంబరపడిపోచున్నారు గాని అన్ని మతశాఖలకంటే అంధమైన మతశాఖ అని వారు గ్రహించడం లేదు. ఇది పితరుల యుగమని, ఇది రాజుల యుగమని, ఇది క్రొత్త నిబంధన కాలమని పరమతండ్రి వాక్యం చెప్పాలి గాని వీళ్ళు సొంత పద్ధతులు ఏర్పాటు చేసుకుని దానికి వాక్యాన్ని అడ్డుపెట్టి నమ్మించాలని ప్రయత్నించినంతమాత్రాన అసత్యము సత్యమైపోదు కాదా! దానికి లేఖనముల ఆధారము కావలెను గదా! అందరు థెస్సలోనికలో ఉన్న సమాజపు వారివలె ఉండరు బెరయ సమాజపు వంటి వారు కూడా ఉంటారు. అ॥కార్య 17:11. గనుక మనుష్యుల అభిప్రాయములను లేఖనములలోనికి చొప్పించకండి.

“ఒకడు తన ఊహను బట్టి చెప్పుటవలన లేఖనములలో ఏ ప్రవచనమును పుట్టదని మొదటి గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై ఎలోహీం మూలముగా పలికిరి. ” 2 పేతురు 2:20,21. గనుక ఎవరు వారి సొంత అభిప్రాయములను బట్టిగాని, వారి సొంత ఊహలనుబట్టి గాని, వారి సొంత ఇష్టమునుబట్టిగాని ఎప్పుడు, ఎక్కడా చెప్పకూడదు.

ఈ మతశాఖకు చెందినవారే నిబంధన అంటే రెండు రాతిపలకలు అని చెప్పుచున్నారు. ఆ రెండు రాతిపలకలమీద ఉన్న 10 ఆజ్ఞలతో అప్పుడు హోరేబులో ఇశ్రాయేలీయులతో నిబంధన చేసెను అని చెప్పి నిబంధన అనగా పది ఆజ్ఞలు అని ద్వితీయోపదేశకాండము 4:13 వాక్యమును చూపెదరు. అయితే అది హోరేబులో మోషే సమక్షములో చేసెనని చెప్పి యిర్మియా 31:31లో చేసే నిబంధన అనగా క్రొత్త నిబంధన అది హోరేబులో చేసినటువంటిది కాదు అని ఉంది అంటే 10 ఆజ్ఞలు కాదు అని మనలను ఒప్పించుటకు ప్రయత్నించి క్రొత్త నిబంధనలో 10 ఆజ్ఞలు లేవు అని మత్తయి సువార్త 5వ అధ్యాయము 21,27 వచనములను చూపి నరహత్యను గూర్చి, వ్యభిచారము ను గూర్చి 38 వచనమును చూపి కొట్లాటను గూర్చి వివరిస్తారు. మీ యొక్క వాదన ప్రకారము చూస్తే అది క్రొత్త నిబంధనలో కాదు ఎందువలన అనగా క్రొత్త నిబంధన అపోస్తులుల కార్యములు 2వ అధ్యాయమునుండి ప్రకటనల వరకు కనుక వీళ్ళు ఏమి చూపిస్తున్నారో ఏమి మాట్లాడుచున్నారో తెలియడంలేదు. రక్షకుడైన యషువ మెస్సీయ పది ఆజ్ఞలను నిలుపుదల చేస్తే వాటిని మార్చితే వాటిని ఆయన అపోస్తులుల కార్యములనుండి ప్రకటనల మధ్యలో ఏదైనా ఒక పత్రికలో చెప్పియుండాలి గాని అది పాతనిబంధనలోనే చెప్పెను ఆయన చెప్పినవి 10 ఆజ్ఞలను నిలుపుదల చేసినట్లుగాని, వాటిని కొట్టివేసినట్లుగాని లేవు. ఆయన వాటిని కొట్టివేయుటకు రాలేదని ముందుగానే ఆయనే సాక్ష్యమిచ్చెను. “ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు, నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు.” మత్తయి 5:17. కాని చాలామంది బోధకులు ఈ వాక్యమును నమ్మక ఆయన ధర్మశాస్త్రమును, ప్రవక్తల లేఖనములను నెరవేర్చిన తరువాత కొట్టివేసెను అని చెప్పుదురు. ఆయన నేను నెరవేర్చిన తరువాత కొట్టివేస్తాను అని ఎక్కడ చెప్పలేదు. ఆయన మాటలు చక్కగా ఉంటే వీళ్ళు యొక్క మాటలు వేరుగా ఉన్నాయి. వీళ్ళలో కొందరు లూకా సువార్త 22:37వ వచనము చూపి ఆయన అంతా సమాప్తము చేసియున్నాడు అని చెప్పుదురు గాని ఆ యొక్క వాక్యము దేనిని గూర్చి తెలియజేస్తున్నది అని పరిశీలన చేయడంలేదు.

– సమాప్తమైనది అంటే ధర్మశాస్త్రము, ప్రవక్తల లేఖనములు అన్ని సమాప్తమైపోయినట్టా? ఏమి సమాప్తమైనది? “నన్ను గూర్చిన సంగతి సమాప్తమవుచున్నదని మీతో చెప్పుచున్నాననేను.” ఇక్కడ నన్ను గూర్చిన సంగతి అని ఉందిగాని ధర్మశాస్త్రము అని గాని ప్రవక్తల వచనములు అని గాని లేదు ఇక్కడ సంగతి అంటే ప్రవచనములు. అవి ఏ ప్రవచనములు అంటే అవి మెస్సీయను గూర్చిన ప్రవచనములు అందుకే ఆయన నన్ను గూర్చిన సంగతి అని అన్నారు. అందువలనే ఆయన నెరవేర్పు ప్రవచనములలో చివరి ప్రవచనమును అక్కడ చెప్పియున్నారు. –“ఆయన అక్రమకారులలో ఒకడుగా ఎంచబడెను అని వ్రాయబడిన మాట నాయందు నెరవేరవలసియున్నది. ఏలయనగా నన్ను గూర్చిన సంగతి సమాప్తమవుచున్నది.” లూకా 22:37 లో చెప్పబడియున్నది గాని నేను పది ఆజ్ఞలను సమాప్తము చేసినాను అని చెప్పలేదు.

మత్తయి సువార్త 5:21లో నరహత్యను గూర్చి చెప్పబడియున్నది. అది పది ఆజ్ఞలలో ఆరవ ఆజ్ఞ. నిర్గమ 20:13, ద్వితీ 5:17లలో వ్రాయబడియున్నది. ఇక్కడ నరహత్యను నేను కొట్టివేస్తున్నాను. పూర్వీకులతో నరహత్య చేయవద్దు అని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా. నేను మీతో చెప్పునదేమనగా – మీ ఇష్టం వచ్చినట్లు మీరు నర్కుని,ఒకనిని ఒకడు పొడుచుకుని చావండి అని మెస్సీయ అంటున్నారా? లేదు కదా? వాక్య భావమును గ్రహించండి.

నరహత్యకు మూలమైన కోపమును గూర్చి చెప్పుచున్నాడు. సహోదరునిపైన కోపము వద్దు కోపగించడంవలన శత్రుత్వము పెరుగుతుంది. దాని వలన పగ పెరిగి నరహత్యకు, గాయపరచుటకు తెగించడం జరుగుతుంది. వీటి అన్నిటికి మూలం కోపం. ముందు కోపించుట మానండి తరువాత నరహత్యలు వెంటనే ఆగిపోతాయి అని చెప్పుచున్నాడు గాని కోపము లేకుండా ప్రేమతో పొడిచి చంపండి అని చెప్పడం లేదు. వాక్యమును చదివి దాని భావమును, సారాంశమును గ్రహించాలి. ఈ విషయము అర్ధంకాని అస్థిరులు, విద్యావిహీనులుతమ నాశనముకొరకు తామే లేఖన భావములను మార్చివేసుకొందురు.

“అయితే వాటిలో కొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవి వీటిని విద్యావిహీనులు, అస్థిరులైనవారు, తక్కిన లేఖనములను అపార్థము చేసినట్లు, తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుదురు, వక్రముగా త్రిప్పుదురు” 2పేతురు 3:16, ఇటువంటి వాళ్ళు అందరూ వారి యొక్క సొంత అభిప్రాయములను నమ్మి తమ్మును తామే నాశనము చేసుకొనుచూ వాక్యభావములను వక్రముగా త్రిప్పుదురు. వీళ్ళు అనేకమైన వాక్యములను వక్రముగా త్రిప్పియున్నారు. దానిలో ముఖ్యమైనవి నిబంధన, పాత నిబంధన, క్రొత్త నిబంధన.

నిబంధన అనగా ఒప్పందము, అంగీకారము, ఒడంబడిక, అవగాహన అను అర్థములనిచ్చును. ఒక వ్యక్తికి వేరొక వ్యక్తికి మధ్య నిబంధన ఏర్పడియుంటే దానికి ఏదైనా సాక్ష్యము, గురుతు, ముద్ర తప్పనిసరిగా అవసరము.

పరమతండ్రి యావె నోవాహు, అతని కుమారులతో నిబంధన చేసినప్పుడు దానికి వర్షపు విల్లు గురుతు. దానిని మనం నేటికి చూడవచ్చును.

1. నోవాహుతో నిబంధనకు గుర్తు – వర్షపువిల్లు ఆదికాండము 9:10–17
2. ఆదాముతో నిబంధనకు గుర్తు – మరణము ఆదికాండము 2:17
3. అబ్రహాముతో నిబంధనకు గుర్తు – సున్నతి ఆది 17:2–14
4. అబ్రహాము అబీమెలెకుకు నిబంధనకు గుర్తు – బావి (బెయేర్షెబా) ఆది 21:31,32
5. ఇశ్రాయేలీయులతో నిబంధనకు గుర్తు – విశ్రాంతిదినము నిర్గమ 31:17

ఈ విధంగా నిబంధనకు ఏదో ఒకటి గురుతై ఉండవలెను. లేఖన గ్రంథములో అనేకమయిన నిబంధనలు ఉన్నాయి ఇవి అన్నీ పాతవి అయిపోతే అప్పుడు పాత నిబంధన గ్రంథము అని అనక పాత నిబంధనల గ్రంథము అని అనాలి. ఎందుకంటే అనేకమైన నిబంధనలు ఈ గ్రంథములో ఉన్నాయి కనుక నిబంధనల గ్రంథం అవుతుంది. ఇప్పుడు పాతనిబంధన అంటే ఏమిటి? అది దేనితో ఏర్పడినది అనేది చూద్దాం. నిర్గమకాండం 24:4–9, హెబ్రీ 9:20 ఇక్కడ మనం ఒక నిబంధనను చూడవచ్చు. అది పాపములను క్షమించుటకు ఏర్పరచబడినది. ఇది రక్తముతో ఏర్పరచబడినది. రక్తముతోనే ఎందుకు ఏర్పరచబడినదంటే “ రక్తము చిందింపకుండా పాపక్షమాపణ కలుగదని సామాన్యముగా చెప్పవచ్చును. హెబ్రీయులకు 9:22. అందువలన ఇది రక్తముతో ఏర్పరచబడినది. పాపములను క్షమించుటకు చేసిన నిబంధన రక్తముతో ఏర్పాటు చేయబడినది గనుక ఈ యొక్క నిబంధనకు గుర్తు రక్తము అందువలన దీనిని రక్తనిబంధన అని అనవచ్చును.

ఈ యొక్క నిబంధన ఏ రక్తము ద్వారా ఏర్పాటు చేయబడినది అంటే మేకల యొక్కయు, గొఱ్ఱెల యొక్కయు, గువ్వల యొక్కయు, కోడెల యొక్కయు, పావురముల యొక్కయు రక్తముతో ఏర్పాటు చేయబడినది. హెబ్రీ 9:12. ఈ యొక్క పశువుల రక్తము ద్వారా పాపక్షమాపణను మన రక్షకుడు నిలుపుదల చేసి తన స్వరక్తము ద్వారా పాపక్షమాపణ కొరకు నిబంధనను ఏర్పాటు చేసెను. అందువలన ముందుగా చేసిన రక్తనిబంధన పాతది అయినందుకు పశువుల రక్తముతో చేసిన రక్త నిబంధన పాత రక్తనిబంధన అయినది. కాని పాత నిబంధన అంటే ఆదికాండము నుండి మలాకీ గ్రంథము వరకు అని తెలివిలేని, బుద్ధిలేని, ఆకలితీరని బోధకులు చెప్పుదురు (యెషయా 56:10,11) గనుక ఇటువంటి బోధలనుండి బయటకు రండి ఇప్పుడు పాతనిబంధన అంటే ఆది–మలాకీ వరకు కాదని అది పాపములను క్షమించుటకు ఆనాటి కాలములో ఏర్పాటుచేసిన పాత రక్త నిబంధన అని తెలుసుకొనండి ఇప్పుడు క్రొత్త నిబంధన అంటే ఏమిటో తెలుసుకుందాము.

మన రక్షకుడైన మెస్సీయ భూమిపై నివాసము చేసినప్పుడు ఆయన మరణమునకు ముందు చేసిన నిబంధన అది తన స్వరక్తముతో అనగా తన సొంత రక్తముతో (హెబ్రీ 7:28, 9:12, అ॥కార్య 20:28) చేసిన రక్తనిబంధన. అది క్రొత్తగా చేసినది గనుక క్రొత్త రక్తనిబంధన అయినది.

1. ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన[1] రక్తము (ఫుట్‌నోట్‌లో 1 క్రింద చూడండి క్రొత్త నిబంధన అని ఉంది) మత్తయి 26:28
2. అప్పుడాయన – ఇది నిబంధన విషయమై[2] అనేకుల కొరకు చిందింపబడుచున్న నా రక్తము (ఫుట్‌నోట్‌లో 2 క్రొత్త నిబంధన అని ఉంది) మార్కు 14:24
3. ఈ గిన్నె మీ కొరకు చిందింపబడుచున్న నా రక్తము వలననైనక్రొత్త నిబంధన లూకా 22:20

పై వాక్యములనుండి క్రొత్త నిబంధన అంటే మత్తయి నుండి ప్రకటనల వరకు కాదని అది పాపములను క్షమించుటకు యషువ మెస్సీయ ఏర్పాటు చేసిన క్రొత్త రక్త నిబంధన అని తెలుసుకొనగలము. కాని అనేక మతశాఖల క్రైస్తవ బోధకులు, విశ్వాసులు ఈ సత్యమును అంగీకరించడంలేదు. ఎందువలన అనగా వీళ్ళు అందరు సత్యసంబంధులు కారు. గనుకనే ఆయన మాటలను నమ్మడం లేదు. “సత్యసంబంధియైన ప్రతీవాడును నా మాట వినుననెను” యోహాను 18:38. క్రొత్త నిబంధన అంటే మత్తయి నుండి ప్రకటనల వరకు అని చెప్పేవాళ్ళు అందరు ఇది సులభమైనది, పాతనిబంధన అంటే (ఆది–మలాకీ) అని చెప్పేవాళ్ళు ఇది కష్టమైనది అని చెప్పుచున్నారు. కాని అవి అన్ని లేఖనములని ఆదికాండము–ప్రకటనల వరకు ఒక్కటే గ్రంథము దీనినంతటినీ కలిపి పరిశుద్ధ గ్రంథము అని అన్నారు. ఆదికాండము నుండి మలాకీ వరకు పాతనిబంధనను గ్రంథమనుకుంటే అది కొట్టివేయబడినదని వాళ్ళు నమ్ముచున్నట్లైతే! కొట్టివేయబడినది పరిశుద్ధమైనది అవుతుందా? అది పరిశుద్ధమైనదైతే ఎందుకు కొట్టివేయబడినది? కొట్టివేయబడినప్పుడు ఎందుకు దానిని చదువుచున్నారు? దానిలో ఉన్నవాటిని ఎందుకు అనుసరిస్తున్నారు? ఆ లేఖనములు ఎవరు వ్రాసినారు? పరిశుద్ధ ప్రవక్తలా? లేక అపవిత్ర ప్రవక్తలా? వీటిని వ్రాయమని ఎవరు చెప్పినారు? పరిశుద్ధుడైన, పవిత్రుడైన పరమతండ్రా? లేక తన స్వార్థంకొరకు స్వలాభం కొరకు గంటకొక రకంగా మాట్లాడే ఈలోక మనుష్యుడా? ఎవరు చెప్పినారు ఒక్కసారి ఆలోచించండి. – “నా నిబంధనను నేను రద్దు పరచను నా పెదవుల గుండ బయలు వెళ్లి మాటను మార్చను” (కీర్తన 89:34) అని పరమతండ్రి వాక్కు వ్రాయబడియున్నది. గనుక ఆదికాండము నుండి మలాకీ వరకు కొట్టివేయబడినదని చెప్పేవాళ్ళు ఈ వాక్యమును చదవండి. క్రొత్తనిబంధన క్రైస్తవులుగా పిలువబడుచున్నవాళ్ళు అందరూ దానిలోని వాక్య ప్రకారము నడుచుచున్నారా? మీకు మీరే ఆలోచించుకొనుడి.

వీళ్ళ ముఖ్య ఉద్దేశ్యము ప్రకారం 10ఆజ్ఞలలో 4వ ఆజ్ఞ అయిన విశ్రాంతిదినమును మార్పు చేసియుంటే దాని స్థానంలో ఆదివారపు ఆరాధనను ఏర్పాటు చేసియుంటే ఆయన విశ్రాంతిదినమును 10ఆజ్ఞలను ఎంత ఖచ్చితంగా తన చేతితో వ్రాసిఇచ్చి దానిని పరిశుద్ధపరచి ఆశీర్వదించి ఒక నిత్య నిబంధనగా (నిర్గమ 31:17) ఇచ్చెనో అదే విధంగా అంతే అధికారయుతంగా, అంతే స్పష్టముగా ఆశీర్వదించి, పరిశుద్ధపరచిన దినము అని అది పరిశుద్ధ సమాజపు దినము అని ఖచ్చితంగా, సూటిగా చెప్పాలి కాని అటువంటిది ఏమీ లేదు వీళ్ళు అపోహపడుచున్నట్లు జరగలేదు. వీళ్ళ అభిప్రాయము ప్రకారము మెస్సీయ విశ్రాంతిదినము మీరినట్లయితే, ఉల్లంఘించినట్లయితే (మత్తయి 12:1–9) ఆయన అక్కడ వారితో ఈ విధంగా చెప్పియుండాలి.

– విశ్రాంతిదినమును పరిశుద్ధంగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము అని పూర్వికులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా! నేను మీతో చెప్పునదేమనగా విశ్రాంతిదినమునకు బదులుగా వేరొక దినమును ఏర్పాటు చేస్తున్నాను. అది మీ అందరికీ ఆరాధన దినముగా ఉండును అని చెప్పెనా? చెప్పలేదు కదా? ఎందుకంటే అది ఎల్లప్పుడు నిలిచి ఉండును గనుకనే. మత్తయి 24:20

ఎందుకు మీరు అవివేకులైన వేషధారుల వలె ఉందురు. అంధులైన మార్గదర్శకులారా! దోమ లేకుండునట్లు వడియగట్టి ఒంటెను మ్రింగువారు మీరే మత్తయి 23:24. క్రొత్తనిబంధన క్రొత్తనిబంధన అని చెప్పుకుంటూ దాని యొక్క పూర్తి అర్ధమును, దానియొక్క పూర్తి భావమును మ్రింగివేస్తూ పాపాన్ని దిగమ్రింగుతూ విశ్వాసము, కృప అంటూ లేని దానిని చూపించుటకు ప్రయత్నిస్తున్నారు. గనుక మీ అవివేక తర్కముల వలన సత్యము అసత్యముగా మారిపోదు. పది ఆజ్ఞలుగల రాతి పలకలు ఇప్పుడు ఎక్కడ ఉన్నవో చూడండి. ప్రకటన 11:19.

పాతనిబంధన అంటే (ఆదికాండము–మలాకీ) చాలా కష్టమైనదని క్రొత్తనిబంధన (మత్తయి–ప్రకటన) సులభమైనది అని అనేక క్రైస్తవ విశ్వాసులు అభిప్రాయపడుచున్నారు. కాని క్రొత్తనిబంధన ప్రకారం ఎందరు జీవిస్తున్నారు?, మత్తయి నుండి ప్రకటన గ్రంథంలో ఉన్న వాక్యముల ఆధారముగా ఎవరు జీవిస్తున్నారు? వాటిని బోధించేవారా? లేక ఆ బోధలను వింటున్నవారా? ఎవరు, ఈ యొక్క వాక్యాన్నిబట్టి మీరు మిమ్ములను పరిశీలించుకొనండి. ఏది సులభమైనదో, ఏది భారమైనదో వాక్యానుసారముగా జీవించుట ద్వారా తెలుసుకొనండి. ఎవడైనను నీమీద వ్యాజ్యెము చేసి నీ అంగీ తీసికొనగోరిన యెడల వానికి నీపై వస్త్రము కూడా ఇచ్చివేయుము. మత్తయి 5:40.

నీకు రెండు అంగీలు ఉన్నయెడల ఒకటి లేనివానికి ఇవ్వమని వ్రాయబడి యున్నది. దీని ప్రకారము ఏ క్రొత్త నిబంధన క్రైస్తవుడైనా ఏ బోధకుడైనా! ఏ విశ్వాసియైనా ఇలా చేయుచున్నాడా? వాక్యములను అపార్థం చేయవద్దు.

ఆయన వాక్యమును వేరు చేయవద్దు, వీడదీయవద్దు, భేదము పెట్టవద్దు. ఆదికాండము నుండి ప్రకటనల వరకు అంతా ఆయన గ్రంథమే గాని దానిలో అనేకమైన నిబంధనలు ఉన్నవి. నిబంధనల పేరుమీద గ్రంథములు ఏర్పాటు చేయలేదు గాని ఒక్క గ్రంథములోనే అనేక నిబంధనలు ఉన్నవి. ఇప్పుడు మనకు ఉన్నది ఒకే ఒక్క గ్రంథము అది పరిశుద్ధ గ్రంథము దానిలో ఉన్న నిబంధనలలో పాత రక్తనిబంధన, క్రొత్త రక్తనిబంధన అనే నిబంధనలు ఉన్నాయి గాని ఇవి రెండూ రెండు గ్రంథములు కావు వీటివంటివే అనేక నిబంధనలు పరిశుద్ధ గ్రంథమందున్నవి. గనుక క్రొత్త నిబంధన అంటే ఏమిటో తెలియని క్రైస్తవులారా! తెలుసుకొనుడి క్రొత్తనిబంధన అంటే వాక్యములు, వచనములు, పుస్తకములు కాదు. అది పాపక్షమాపణ నిమిత్తము ఏర్పాటు చేయబడిన రక్తపు గుర్తు. ఇది క్రొత్త రక్తనిబంధన. గనుక సత్యమును గ్రహించండి. ఇంకను లేఖనములలో ఏవైన సందేహము ఉంటే వెంటనే వ్రాయండి. సత్యవాక్యము పొందండి. పరమతండ్రి యావె మిమ్ములను తన సత్యమైన మార్గములో మంచి సహవాసములో నడిపించును గాక!!

***– బ్రదర్ సి. హెచ్ చంద్రశేఖర్***

# ఎలోహీమైన యావెకు
## కృతజ్ఞతాస్తుతులు, మ్రొక్కుబళ్ళు చెల్లించుడి!!

సర్వాధికారియు సృష్టికర్తయైన యావె భూమ్యాకాశములను సృజించాడు. భూమిపై విత్తనములు గల ఫలమిచ్చు ఫలవృక్షములను, సముద్రపు చేపలను, ఆకాశపక్షులను, పశువులను, భూమిపై ప్రాకు పురుగులను సృజించాడు. ఆఖరిగా ఆయన నరుని సృజించాడు పైన పేర్కొన్న వాటిని నరుని ఏలుకోమన్నాడు వాటిలో కొన్నింటిని నరులకు ఆహారంగా నియమించాడు. నరులకు అత్యవసరాలైన గాలి, నీరు ఉచితంగా, మరియు విరివిగా లభ్యమయ్యేటట్లు ఎలోహీం ఏర్పాటు చేశాడు. కాని నరులకు ఇన్ని చేసిన సృష్టికర్త పట్ల మానవులు చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారు. ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించలేకపోవుచున్నారు. లోకరీతిగా చూచినట్లయితే ఎవరైనా మనకు చిన్నపాటి సహాయం చేసినా వారికి పదేపదే థ్యాంక్స్ చెబుతాం. కొంచెం పెద్ద సహాయం చేస్తే "మీ మేలు జీవితాంతం మరచిపోలేం, మీకు జీవితాంతం ఋణపడి ఉంటాం" అని చెబుతాం. మరి మనకోసం ఇన్ని ఏర్పాట్లు చేసిన ఎలోహీంనకు ఎంతగా థ్యాంక్స్ చెప్పాలి. మనకు జీవాన్ని, జీవితాన్ని ఇచ్చి మనలను అనుక్షణం కాపాడుచున్న ఆయనకు ఇంకెంతగా ఋణపడి ఉండాలి? ఎలోహీం చేత 'నా హృదయానుసారుడు' అని పిలిపించుకున్న దావీదు, గొఱ్ఱెల కాపరిగా ఉన్న స్థితి నుండి ఇశ్రాయేలీయుల మీద రాజుగా ఉన్నంతవరకు తన జీవితకాలమంతయూ యావె చేసిన మేలులను ప్రతిదినం స్మరణకు తెచ్చుకునేవాడు. **నా ప్రాణమా, యావెను సన్నుతించుము. నా అంతరంగమునందున్న సమస్తమా, ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము. ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము** <u>*కీర్తనలు 103:1-5*</u> అంటూ కీర్తనలు పాడుకునేవాడు. మనం ఆ విధంగా స్తుతిస్తున్నామా? ఎటువంటి ఉపాధి లేనప్పుడు ఉద్యోగం కోసం చాలా ప్రార్ధనలు చేసేస్తాము. కన్నీటి ప్రార్ధనలు, ఉపవాస ప్రార్ధనలు ఇలా రకరకాలుగా ప్రార్ధిస్తాము. తీరా ఉద్యోగం లభించాక, మనకు కావల్సినవి పొందిన తర్వాత ప్రార్ధనలు అన్ని కట్టిపెట్టేస్తాం. ఎలోహీం చేసిన మేళ్ళను మరచిపోతాం. తమ తెలివితేటలు, జ్ఞానం వలననే వాటిని సాధించామని గర్వపడతాం. తామేదో గొప్పవారం అయినట్లు భావించుకొని ఇతరులను చులకనగా చూస్తాము. వినయ విధేయతలు ఉండవు. తగ్గింపు స్వభావం ఉండదు. పరమతండ్రి చిత్తం ప్రకారం కాకుండా తమ అహంకారపూరితమైన హృదయాలోచనలు చొప్పున నడచుకొంటారు. భక్తుడైన దావీదును చూడండి, ఆయన ఎలోహీం కొరకు ఒక ఆలయాన్ని కట్టించాలని నిర్ణయించుకున్నప్పుడు, యావె ప్రవక్తయైన నాతానును రాజునొద్దకు పంపి దావీదు కాలంలో కాకుండా అతని కుమారుడైన సొలొమోను కాలంలో ఆలయం నిర్మించబడుతుందని సెలవిచ్చినప్పుడు దావీదు యావె నిర్ణయాన్ని శిరసావహించాడు. పైగా తనను తాను తగ్గించుకొని "యావె తనను ఏర్పరచుకొనుటకు నేనెంతటివాడను, నా యిల్లు ఏపాటిది" అనుకొన్నాడు. అంతటి తగ్గింపుస్వభావం మనకుందా? మనకున్న ఆధిక్యతలు అన్ని యావె వలననే మనకు అనుగ్రహింపబడుతున్నాయి. కాబట్టి ఎవరూ కూడా దేనిని బట్టి అతిశయింపకూడదు. **"యావెయే జ్ఞానమిచ్చువాడు. తెలివియు వివేచనయు ఆయన నోటనుండి వచ్చును"** <u>*సామెతలు 2:6*</u>. **నరులకు ఐశ్వర్యం కేవలం వారు కష్టపడుటవలన మాత్రమే కాక యావె ఆశీర్వాదం వలన కలుగుతుందని** <u>*సామెతలు 10:22*</u>. జ్ఞానియైన సొలొమోను సెలవిస్తున్నాడు. **"యావె ఈలాగు సెలవిచ్చుచున్నాడు – జ్ఞాని తన జ్ఞానమునుబట్టియు శూరుడు తన శౌర్యమునుబట్టియు అతిశయింపకూడదు. ఐశ్వర్యవంతుడు తన ఐశ్వర్యమునుబట్టి అతిశయింపకూడదు. అతిశయించువాడు దేనినిబట్టి అతిశయింపవలెననగా, భూమి మీద కృపచూపుచు నీతిన్యాయములు జరిగించుచున్న యావెను నేనేయని గ్రహించి నన్ను పరిశీలనగా తెలుసుకొనుటబట్టియే అతిశయింపవలెను"** <u>*యిర్మీయా 9:23,24*</u>. **ఘనతకు ముందు వినయముండును** <u>*సామెతలు 15:33*</u> కాబట్టి ప్రతీ ఒక్కరు వినయంతో నడుచుకొనాలి. అదే విధంగా యావె మనకు చేసిన మేలులనుబట్టి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకు ఆయన మనకు నియమించిన నియామక కాలాలలో ఆయన సన్నిధికి రావాలి. ఇది ప్రతి ఒక్కరి యొక్క ప్రథమ కర్తవ్యమైయున్నది. కానీ ఆ విధంగా జరగడం లేదు. ఆయన నియామక కాలముల పట్ల చాలామంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. సంవత్సరమునకు మూడుమారులు తప్పనిసరిగా ఆయన సన్నిధిని కనబడాలని, ఆయన మందిరములోనికి కానుకలు, ప్రతిష్ఠిత అర్పణలు, దశమభాగాలు తీసుకొనిరావాలని ఆ స్థలములో కుటుంబములతో పాటు లేవీయులను, విధవరాండ్రను అనాథలను కలుపుకొని భోజనం చేయాలని, ఆయన సన్నిధిని ఆనందించాలని ధర్మశాస్త్రం మనకు బోధించుచున్నది. కాని చాలామంది ఈ సంగతి పట్టించుకోవడం లేదు. ఎవరో ఏదో అనుకుంటారని మ్రొక్కుబడిగా రావడం, ముళ్ళమీద కుర్చున్నట్లు ఉండడం, వెళ్లిపోవడం. ఇదేనా యావె మనకు చేసిన మేలులనుబట్టి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించేపద్దతి? దావీదు మనవంటి మనుష్యుడే కాని ఎలోహీంపట్ల దావీదుకున్న శ్రద్ధాసక్తులు అపారం. ఎలోహీం మందసమును ఓబేదెదోమ ఇంటిలోనుండి దావీదు పురమునకు తీసుకొనివస్తున్నప్పుడు దావీదు, రాజయినను సామాన్యునివలె యావె సన్నిధిని గంతులు వేసాడు, నాట్యం చేశాడు. తన శక్తికొలది యావె సన్నిధిని ఆడాడు. మరి అంతటి ఆసక్తి మనలో ఉందా? ఒకసారి పరీక్షించుకోండి. ఇశ్రాయేలీయుల మీద రాజుగా ఉన్న దావీదు ఎన్ని కార్యాలున్నా, ఎంతో కుటుంబ బాధ్యత ఉన్నా నియామక కాలాలలో యావె సన్నిధికి రావడానికి ఎంతో ఉత్సాహం చూపేవాడు. ఆయన రచించిన కీర్తనలలో ఆ విషయం మనకు స్పష్టంగా కనబడుతుంది. **"యావె మందిరావరణములను చూడవలెనని నా ప్రాణము ఎంతో ఆశపడుచున్నది అది సొమ్మసిల్లుచున్నది. జీవముగల ఎలోహీంను దర్శించుటకు నా హృదయమును నా శరీరమును కేకలు వేయుచున్నవి"** <u>*కీర్తనలు 84:2*</u> **నీ ఆవరణములో ఒక దినము గడుపుట వెయ్యిదినముల కంటె శ్రేష్ఠము. భక్తిహీనుల గుడారములలో నివసించుటకంటె నా ఎలోహీం మందిర ద్వారమునొద్ద నుండుట నాకిష్టము.** <u>*కీర్తనలు 84:10*</u> **యావె మందిరమునకువెళ్ళుదుమని జనులు నాతో అనినప్పుడు నేను సంతోషించితిని.** <u>*కీర్తనలు 122:1*</u> మరి మనకు అంత సంతోషంగా ఉందా? **"ఆయన ప్రజలందరి యెదుటను యావె మందిరపు ఆవరణములలోను యెరూషలేమా, నీ మధ్యను నేను యావెకు నా మ్రొక్కుబళ్ళు చెల్లించెదను. యావెను స్తుతించండి"** <u>*కీర్తనలు 116:18,19*</u>. మరి మనం కూడా రాజైన దావీదు వలె ఎలోహీం మందిరములోనికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచూ ప్రవేశించాలి. మనమ్రొక్కుబళ్ళు చెల్లించాలి. ఇది ఎవరికి వారు వ్యక్తిగత బాధ్యతగా గుర్తెరగాలి. కాని ఆ విధంగా జరగడం లేదు. సహోదరులారా! తల్లి గర్భమున రూపింపబడక మునుపే ఆయన మనలను ఎరిగియున్నాడు. ముదిమి వచ్చువరకు నిన్ను ఎత్తుకొనువాడను నేనే అని సైన్యములకధిపతియగు యావె సెలవిచ్చుచున్నాడు. మనలను వ్యాధి బాధలనుండి, శత్రుభయమునుండి కాపాడుచున్నవాడు ఆయనే. ఈ విషయాలన్ని మరచిపోయి మనం ఎలోహీంనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించకుండా ఆయనపట్ల మనం దారుణంగా ప్రవర్తించుచున్నాము. తన పిల్లలు ఏనాటికైనా మారకపోతారా అని ఎలోహీం ఎంతో దీర్ఘశాంతంతో కనిపెట్టుచున్నాడు. ఆయన సహనానికి పరీక్ష పెట్టకండి **"ఆయన తన మనస్సు తనమీదనే ఉంచుకొనిన యెడల తన శ్వాసనిశ్వాసములను తన యొద్దకు తిరిగి తీసికొనినయెడల శరీరులందరు ఏకంగా నశించెదరు"**. <u>*యోబు 34:14*</u> కాబట్టి యావె ఆగ్రహం మనపైని రగులుకొనకమునుపే మనం మేల్కొనడం మంచిది. ఆయన ఆజ్ఞలు, కట్టడలు ప్రకారం జీవించాలి. యావె మనకు నియమించిన నియామకకాలాలలో ఆయన మందిరమునకు రావాలి. వాటిని క్రమం చొప్పున చేయాలి. ఆయన మనకు చేసిన మేలుల నిమిత్తం ఆయనకు కానుకలు, అర్పణలు, దశమభాగాలు చెల్లించాలి. ఆ విధంగా చేసిన యెడల ఆయన మనలను దీవిస్తాడు. లోకస్తులందరికంటే అత్యధికంగా ఆశీర్వదిస్తాడు. నిజానికి యావె చేసిన మేలులకు ప్రతిగా మనం మన ప్రాణాలతో సహా ఏమిచ్చినా సరిపోదు. సమస్తమును ఆయనకు చెందినవి. మనదంటూ మనకంటూ ఏమిలేదు. ఏదైనా మనకుంటే అది యావె వలన కలిగినదే. రాజైన దావీదు, సొలొమోను నిర్మింపనైయున్న మందిరపుపని నిమిత్తం తన స్వంత బంగారమును వెండిని ఇచ్చాడు. ఈ వెండి, బంగారములు యావె వలనే తమకు కలిగి ఉన్నాయని వినయంగా ఒప్పుకొనుచున్నాడు. **మా ఎలోహీం యావె, నీ పరిశుద్ధ నామము యొక్క ఘనత కొరకు మందిరమును కట్టించుటకై మేము సమకూర్చిన సముదాయమును నీవలన కలిగినదే. అంతయు నీదియైయున్నది.** <u>*1దిన 29:16*</u> విశ్వాసులకు తండ్రి అయిన అబ్రాహాము రాజులను సంహరించి కొల్లసొమ్మంతటిని తిరిగి సంపాదించుకొని వచ్చుచున్నప్పుడు సర్వోన్నతుని యాజకుడైన మెల్కీసెదెకు అబ్రాహామును ఎదుర్కొని అతనిని దీవించినప్పుడు, అబ్రాహాము అన్నింటిలో పదియవవంతును మెల్కీసెదెకుకు ఇచ్చాడు. అబ్రాహాము సంతానమైన మనం కూడా మన రాబడిలో పదియవ వంతు ఆయన సేవకునికి చెల్లించాలి. **"నీ రాబడిలో అంతటిని ప్రథమఫలమును, నీ ఆస్తిలో భాగమును ఇచ్చి యావెను ఘనపరచుము" అని జ్ఞానియైన సొలొమోను సెలవిస్తున్నాడు. ఆ విధంగా చేస్తే నీ కొట్లలో ధాన్యము సమృద్ధిగా ఉండును. నీ గానుగలలో నుండి క్రొత్త ద్రాక్షారసం పైకి పొరలి పారును** <u>*సామెతలు 2:9,10*</u> అని హామీ యిస్తున్నాడు.

సహోదరులారా! నేడు మనం అతి భయంకరమైన పరిస్థితులలో జీవించుచున్నాము. రకరకాల రోగాలు ప్రజలను కబళిస్తున్నాయి. త్రాగేనీరు విషం, పీల్చేగాలి విషపూరితంగా ఉంది. ప్రస్తుతం ప్రపంచం స్వైన్‌ఫ్లూ భయంతో వణికిపోతున్నది. లెక్కలేనన్ని నేరాలు ఘోరాలు జరుగుతున్నాయి. ఎంతోమంది ప్రజలు యాక్సిడెంట్ల రూపంలో ప్రకృతివైపరీత్యాలవల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. మర్డర్లు, మానభంగాలు, కిడ్నాప్‌లు ఎక్కువగా ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు టెర్రరిస్టుల కార్యకలాపాలు మరోక ఎత్తు. ఇటీవల కాలంలో టెర్రరిస్టుల కార్యకలాపాలవల్ల ప్రాణాలు కోల్పోయే వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ఈ వ్యాసం వ్రాసే సమయానికి పాకిస్తాన్‌లో ఆత్మాహుతి దాడులవల్ల దాదాపు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇన్ని రకాలుగా అపాయాలు సంభవించి ఇంతమంది ప్రాణాలు కోల్పోతున్నారు, మనం జీవించి ఉన్నామంటే అది యావె కృపవలననే. ఇటువంటి అపాయాలన్నిటినుండి మనలను కాపాడి జీవింపజేయుచున్న ఎలోహీంనకు మనం కృతజ్ఞతాస్తుతులు తప్పక చెల్లించవలసినదే. ఆయన సన్నిధిని మన మ్రొక్కుబళ్ళు చెల్లించవలసిందే. మన రాబడిలో దశమభాగములను ఇవ్వకపోతే మనం యావె యొద్ద దొంగిలినవారం అని ప్రవక్తయైన మలాకీ ద్వారా యావె సెలవిచ్చుచున్నాడు. ఇందువల్ల మనం శాపగ్రస్తులం అవుతామని హెచ్చరిస్తున్నాడు. యావెకు మనం అర్పించే ఈ దశమ భాగాలన్నీ ఆయన తన సేవకులకు స్వాస్థ్యంగా ఇచ్చియున్నాడు <u>*సంఖ్యా 18:24*</u> వారికి ప్రజలమధ్య స్వాస్థ్యముండదు. యావెయే వారి స్వాస్థ్యము. ప్రజలు ఎలోహీంనకు అర్పించేవన్నీ ఆయన సేవకులకు చెందుతాయి. <u>*సంఖ్యా 18:24*</u>. మరి మనం దశమభాగములు చెల్లించకపోతే ఆయన సేవకుడు ఎలాజీవిస్తాడు? ఎలా సేవచేయగలరు? కాబట్టి మనం తప్పనిసరిగా మన దశమభాగములు చెల్లించాలి. మనంగాని దశమభాగములు ఆయన మందిరములోనికి తీసుకొనివచ్చినట్లయితే ఆకాశపు వాకిండ్లను విప్పి పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకధిపతియగు యావె సెలవిచ్చుచున్నాడు. మనంగాని మన రాబడిలో పదియవ వంతు ఆయనకు చెల్లిస్తే మిగిలిన తొమ్మిది వంతులు మనం దక్కించుకుంటాం. సారెపతులోని విధవరాలు చేసినపనిని జ్ఞాపకమునకు తెచ్చుకొనండి. ఏలియా ఆమెతో చెప్పినదేమనగా మొదట చిన్న అప్పము చేసి తనకిమ్మన్నాడు. ఆ తరువాత ఆమెకొరకు ఆమె బిడ్డకొరకు అప్పములు చేసుకోమన్నాడు. అవి భయంకరమైన కరవు రోజులు. అయినా ఆ స్త్రీ ఏలియా మాటకు లోబడి మొదట ఏలియాకు ఆహారం పెట్టింది. అది మొదలుకొని మరల వర్షం కురిసేవరకు ఆమెకు ఏలోటూ రాలేదు. సహోదరులారా! ఆరోగ్యమే మహాభాగ్యం అను లోకోక్తి మనకు తెలిసినదే కదా! ఈ రోజుల్లో చాలామంది అనేక రోగాలబారిన పడి అనారోగ్యం పాలవుతున్నారు. మనుష్యుల సంపాదనలో మూడవవంతు వారికి వచ్చే వ్యాధులను నయం చేసుకోవడానికే ఖర్చవుతున్నదని ఒక పత్రిక సర్వేలో తేలింది. అంతటి బాధలేకుండా మనలను నిత్యం ఆరోగ్యవంతులుగా ఉంచుతున్న కృపామయుడగు యావెనకు మీ దశమ భాగములను అర్పించడానికి ఎందుకు వెనుకాడుతున్నారు? యావె శరీరధారిగా ఈ లోకంలో జీవించినపుడు **"భూమిమీద మీ కొరకు ధనమును కూర్చుకొనవద్దు; ఇక్కడ చిమ్మెటయు, తుప్పును తినివేయును, దొంగలు కన్నమువేసి దొంగిలెదరు."** <u>*మత్తయి 6:19*</u> అని సెలవిచ్చాడు. **"పరలోకమునందు మీ కొరకు ధనమును సమకూర్చుకొనుడి; అచ్చట చిమ్మెటయైనను, తుప్పునైనను దానితినివేయదు. దొంగలు కన్నము వేసి దొంగిలరు"** అని సాక్ష్యాత్తు ఎలోహీం హామీ యిస్తున్నాడు. కాబట్టి ప్రతీ ఒక్కరు పరలోకములో ధనం దాచుకోవాలి. అదేలాగు అంటే ఈలోక పరమతండ్రి కార్యముల కోసం ఉపయోగించే ప్రతీ పైసా పరలోకంలో మన పేరున ఎక్కౌంట్‌లో జమ అవుతుంది. నా పేరిట వచ్చిన వానికి గిన్నెడు నీళ్ళు ఇచ్చిన సరే వాడు తన ఫలం పోగొట్టుకోడు అని యషువ మెస్సీయ వాగ్ధానం చేస్తున్నాడు. యషువ మెస్సీయ తన మహిమతో వచ్చునప్పుడు సమస్తదూతలు ఆయనతో కూడ ఉండగా తన మహిమగల సింహాసనముమీద ఆసీనుడైనప్పుడు కుడివైపున గొఱ్ఱెలను (మనుష్యులను) చూచి వారు మిక్కిలి అల్పులైన సహోదరులకు సహాయం చేశారు కాబట్టి నిత్యరాజ్యాన్ని స్వతంత్రించుకోమని చెప్పాడు. ఎడమవైపునున్న వారిని చూచి వారు ఆయనకు అంటే ఆయన పేరిట వచ్చినవారికి ఎటువంటి సహాయం చేయలేదు కాబట్టి వారిని నిత్యాగ్నిలోనికి పొమ్మని చెబుతాడు. కాబట్టి మనం జాగ్రత్తపడి ప్రస్తుత కాలంలో ఆయన సేవచేయుచున్న సువార్తికునికి మనం అన్నివిధాలా సహాయం చేయాలి. నేడు సత్యము తెలియని ప్రజలు ఎందరో ఉన్నారు. వారందరికి సువార్త ప్రకటించవలసిన బాధ్యత మనమీద ఉన్నది. మనమందరం ప్రత్యక్షంగా సువార్త చేయలేకున్నా సువార్త ప్రకటిస్తున్న సహోదరునికి అండగా నిలబడగలిగితే ఆ సేవలో మనం పాలు పంచుకున్నవారం అవుతాము. దీనికోసం మీ కానుకలు, దశమభాగములు క్రమం తప్పకుండా చెల్లించండి. పరిశుద్ధుల కొరకైన పరిచర్య నిమిత్తము పిసితనంగా ఇయ్యక ధారాళంగా ఇవ్వమని కొరింథీయులకు సౌలు చెబుతున్నాడు. కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంటకోయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును. సణుగుకొనకయు బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను; ఎలోహీం ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమిచును అని అపోస్తలుడైన సౌలు ప్రకటిస్తున్నాడు. వెదజల్లి అభివృద్ధి పొందువారు కలరు. తగినదానికన్న తక్కువ ఇచ్చి లేమికి వచ్చువారు కలరు అని జ్ఞానియైన సొలొమోను ప్రకటిస్తున్నాడు.

కాబట్టి ప్రియ సహోదరీ సహోదరులారా! యావె, మీపట్ల చేసిన మేలులకు ప్రతిగా ఆయనకు కృతజ్ఞతాస్తుతులు ప్రతిదినం చెల్లించండి. ఆయన నియమించిన నియామక కాలములో ఉత్సాహగానము చేయుచూ ఆయన సన్నిధికి రండి. పరమతండ్రి మిమ్ములను ఆశీర్వదించినకొలది మీ కానుకలు, దశమభాగములు చెల్లించండి. పరమతండ్రి మిమ్ములను అత్యధికముగా ఆశీర్వదించును గాక! అన్నిటియందు ఎల్లప్పుడును మీలో మీరు సర్వ సమృద్ధి గలవారై ఉత్తమమైన ప్రతికార్యము చేయుటకు ఎలోహీం మీ యెడల సమస్తవిధములైన కృపను విస్తరింపజేయునుగాక.!

***– బ్రదర్ పి. రాజు***

***మొదటి పేజీ తరువాయి........................***

| | | |
|---|---|---|
| యోవేలు | రక్షకుడు | 2:32 |
| ఆమోసు | ---- | ---- |
| ఓబద్యా | రక్షకుడు, రాజ్యము | 21వ వచనము |
| యోనా | లోకమును ప్రేమించుట | 4:10,11 |
| మీకా | బెత్లెహేములో పుట్టుట | 5:2 |
| నహూము | సమాధానము | 1:15 |
| హబక్కూకు | రక్షణ | 3:13 |
| జెఫన్యా | రక్షణ | 3:16,17 |
| హగ్గయి | మానవ హృదయాలలో జీవించుట | 2:7 |
| జెకర్యా | నిజమైన కాపరి | 11:4-11 |
| మలాకీ | న్యాయతీర్పు | 4:2,3 |

| | |
|---|---|
| రాజమండ్రి ప్రాంతంలో సహవాసము కొరకు ఎదురుచూచుచున్న సహోదరులు | 9290619307 |
| హైదరాబాద్ ప్రాంతంలో సహవాసము కొరకు ఎదురుచూచుచున్న సహోదరులు | 9292802443 |
| మెదక్ ప్రాంతంలో సహవాసము కొరకు ఎదురుచూచుచున్న సహోదరులు | 9292802447 |
| కరీమ్‌నగర్ ప్రాంతంలో సహవాసము కొరకు ఎదురుచూచుచున్న సహోదరులు | 9177091736 |
| గుంటూరు ప్రాంతంలో సహవాసము కొరకు ఎదురుచూచుచున్న సహోదరులు | 9293718885 |

నంబర్లను సంప్రదించండి

# యషువ మెస్సీయ కాడా? - 4 సీరియల్

యషువ మెస్సీయ కాడు అని బోధించువాడు అబద్ధబోధకుడని (1యోహాను 2:22) ఖండితంగా చెప్తుంది. మొదటి శతాబ్దంలో ఆది అపోస్తలులు, యూదుల వాదమును బహిరంగముగాను గట్టిగాను ఖండించారు. అ॥కార్య 9:22,18:25, యషువ మెస్సీయ యూదులను చాలా నిశితంగా ఖండించెడివాడు. వారి అబద్ధములను, నటనను, శోధనను, యుక్తి-కుయుక్తులను ఖండించి బుద్ధి చెప్పి పంపించెడివాడు. లేఖనములెరుగని యూదులను యషువ చాలాసార్లు గద్దించాడు. అనేకమైన కుయుక్తి ప్రశ్నలు తయారుచేసుకుని, వంకర వ్యాఖ్యానములు చేస్తూ యషువ వద్దకు వచ్చెడివారు. ఆయన వారి దుర్బుద్ధులు ఎరిగి సమాధానం చెప్పి పంపెడివాడు. కొన్నిసార్లు పోయి నేర్చుకోండి అని, చెప్పను పొమ్మని కూడా అన్నాడు. మత్తయి 21:27, మార్కు 11:33 యషువ మనుష్యుల ఆంతర్యములను ఎరిగినవాడు (యోహాను 2:24,25) వారి బుద్ధులను కనిపెట్టెడివాడు.

యూదులంటే ఏలోహీం బిడ్డలు, ఎంతో గొప్పవారని నేను కూడా అనుకునేవాడ్ని. కాని పాతనిబంధన గ్రంథంలోనే (ఆదికాండం-మలాకీ) యావె చాలా హీనమైన వారినిగా వ్రాయించాడు. అవే పనికిమాలిన లక్షణములు క్రొత్తనిబంధనలో కూడా రికార్డు చేయబడినవి చూడండి;

యషువ యూదుల తలంపులు గ్రహించి...............................మత్తయి 9:4
యషువ యూదుల తలంపుల నెరిగి...............................మత్తయి 12:25
యషువ యూదుల శోధనలు ఎరిగి...............................మత్తయి 16:1
యషువ యూదుల శోధన నెరిగి...............................మత్తయి 19:3
యషువ యూదుల ప్రశ్నలు ఎరిగి...............................మత్తయి 21:24
యషువ యూదుల చిక్కుప్రశ్నలు ఎరిగి...............................మత్తయి 22:15,16
యషువ యూదుల చెడుతనమెరిగి...............................మత్తయి 22:18
యషువ యూదుల వేషధారణ ఎరిగి...............................మత్తయి 22:18
యషువ యూదుల శోధన ఎరిగి...............................మత్తయి 22:35
యషువ యూదుల హృదయాలోచనలు గ్రహించి......................మార్కు 2:8
యషువ యూదుల మాటలు విని...............................మార్కు 2:17
యషువ యూదుల నేరముమోపవలెననే తలంపులు గ్రహించి.......మార్కు 3:2
యషువ యూదుల హృదయకాఠిన్యము గ్రహించి......................మార్కు 3:5
యషువ యూదుల తప్పుడు ప్రచారమును గ్రహించి...................మార్కు 3:22,23
యషువ యూదుల వేషధారణను గ్రహించి..........................మార్కు 7:7
యషువ యూదుల శోధన ప్రశ్నలను ఎరిగి..........................మార్కు 10:2
యషువ యూదుల మాటలలో చిక్కుపర్వాలనెడి ఆలోచనలు ఎరిగి....మార్కు 12:13
యషువ యూదుల వారి వేషధారణ నెరిగి..........................మార్కు 12:15
యషువ యూదుల వారి శోధన ప్రశ్నలు ఎరిగి......................మార్కు 12:15
యషువ యూదుల లేఖనములెరుగని స్థితిని గ్రహించి...............మార్కు 12:24
యషువ యూదుల యావె శక్తిని ఎరుగని స్థితిని గ్రహించి............మార్కు 12:24
యషువ యూదుల ఆలోచనలు ఎరిగి..............................లూకా 5:22
యషువ యూదుల సణుగులు విని...............................లూకా 5:30,31
యషువ యూదుల నేరముమోపవలెననే ఆలోచన ఎరిగి..............లూకా 6:7,8
యషువ యూదుల మనసులో అనుకున్నవాటిని ఎరిగి.................లూకా 7:39,40
యషువ యూదుల శోధన ప్రశ్నలు ఎరిగి..........................లూకా 10:25-27
యషువ యూదుల అభ్యంతరము ఎరిగి..............................లూకా 11:37-39
యషువ యూదుల నేరము మోపుట ఎరిగి..........................లూకా 11:45,46
యషువ యూదుల తప్పులు పట్టాలనే ఆలోచన ఎరిగి................లూకా 11:54-
యషువ యూదుల వేషధారణ ఎరిగి...............................లూకా 13:14-17

ఇలా నీచమైన ఆలోచనలతో యషువ వద్దకు వీరు వచ్చి చీవాట్లు తినేవారు. ఎంతసేపూ గుంటనక్క ఆలోచనలే గాని మంచి ఆలోచనలు వారి హృదయాలలో గాని, వారి ప్రవర్తనలో గాని, కనిపించెడివికావు. యషువను మెస్సీయగా నమ్మని యూదులలోనే ఇన్ని దుష్టగుణాలు ఉంటే, యూదులు కాకుండానే యూదుల్లా వేషం వేసిన అన్యులు (ప్రకటన 2:9) ఇంకెన్ని నీచమైన గుణలక్షణములు కలిగి ఉంటారో మనం ఆలోచించవలసి ఉంది. గనుక యషువ మెస్సీయ కాడు అని బోధించువారి నెవరినైనా చాలా జాగ్రత్తగా కనిపెట్టి తగిన గుణపాఠం వాక్యం ద్వారా చెప్పవలసి ఉంది. **యషువ వద్దకు వారు వచ్చినప్పుడు యషువ వారి హృదయాంతరంగంలో ఏముందో ముందే గ్రహించెడివాడు.** అటులనే మనం కూడా పరిశుద్ధాత్మశక్తితో వారి యుక్తులను-కుయుక్తులను పసిగట్టవలసి ఉంది.

క్రిందటి నెలలో ఒక వ్యక్తి నా వద్దకు వచ్చాడు. అతడు **యషువ మెస్సీయ కాడు** అని బోధించుచున్నవాడు. అయితే అతను ఏమీ ఎరుగనివానిలా, ఏదో తెల్సుకోవాలి అన్నట్లుగా మా వద్దకు వచ్చి దొరికిపోయాడు. తీరామేము ఆరా తీయగా అతడు తను ఎవరో ఒప్పుకోవలసిన పరిస్థితి వచ్చి ఆఖరికి ఒప్పుకున్నాడు. అప్పుడు మేము పొమ్మని చెప్పాము. పోయి చెడుప్రచారం మొదలెట్టాడు. ఇంటికెళ్ళితే పొమ్మన్నాడు అంటూ ప్రచారం చేసుకుంటున్నాడు గాని ఎందుకు పొమ్మన్నామో అది మాత్రం చెప్పడు. అన్నీ వంకర వ్యాఖ్యానాలు చేస్తాడు. వాక్యానికి తప్పుడు అర్థాలు చెపుతూ ఉంటాడు. పనికిమాలిన సవాళ్ళు విసురుతూ ఉంటాడు. ఏదో పెద్ద గొప్ప సువార్తికుడిగా ఫీల్ అయ్యిపోతూ ఉంటాడు. కాని తోరా ప్రకారం ఇతడు అసలు సువార్తకే పనికిరాడు. చదవండి (లేవీ 21:16-21). ఈ లక్షణం కలిగిన వాడు ఎలా సువార్తికుడు అవుతాడో తోరా చదివేవారే చెప్పాలి. గనుక తోరా గూర్చి బోధించేవారి విషయంలో ఈ క్యారెక్టర్స్ ఉంటే వారు అసలు పరమతండ్రిచే ఎన్నుకొనబడినవారు కారు, అవ్వరు. కుంటివాడు, గ్రుడ్డివాడు సువార్తికుడు కాడు.

ఇంకొక వ్యక్తి : లేఖనములంటే ఆదికాండం నుండి మలాకీ గ్రంథం వరకేనంటూ, వాటిని ఋజువు చేసుకోవడానికి క్రొత్తనిబంధన రిఫరెన్సులు వాడతాడు. ఉదా:- అ॥కార్య 17:11, కాని ఇక్కడ ఈ వ్యక్తి అర్థం చేసుకోవలసిన విషయం ఒకటి ఉంది. అపోస్తలుడైన సౌలు లేఖనములను ఎత్తి చూపుతూ "యషువయే మెస్సీయ" అని బోధించాడు అ॥కార్య 17:3, 18:5, కాని నేడు మన మధ్య ఉన్న వారు యషువ మెస్సీయ కాడు అనడానికి లేఖనములను అపార్థము చేయుచూ, వాటికి వక్రభాష్యము పలుకుచున్నారు. ఇది విశ్వాసులు గ్రహించాలి.

అపోస్తలుడైన సౌలు, యషువ మెస్సీయ, అపోస్తలులు మొ॥గు వారంతా ఆదికాండం నుండి మలాకీ వరకూ గల పుస్తకాలలో వ్రాయబడిన మెస్సీయను గూర్చిన లేఖనములు-ప్రవచనములు బోధించారు.

1. యెషయా 53వ అధ్యాయంలోని లేఖనము ద్వారా ఫిలిప్పు నపుంసకునికి (అధికారికి) eunuch <cariyc> యషువను గూర్చి సువార్త చేస్తే, యషువ మెస్సీయ కాడు అనే వారు యెషయా 53వ అధ్యాయం ఇశ్రాయేలు దేశం కోసం అని వంకర వ్యాఖ్యానం చేస్తున్నారు. అ॥కార్య 8:32-35. గ్రహించండి వారి మోసం.
2. యెషయా 7:14 యషువను గూర్చి అని మత్తయి (మత్తయి 1:22) చెప్తుంటే, యషువ మెస్సీయ కాడు అనే వారు దీనికి వంకర వ్యాఖ్యానం అల్లుతున్నారు. ఇలా అనేకమైన లేఖనములకు-ప్రవచనములకు తప్పుడు అర్థములు తీయుచూ వంకరభావములు చెపుతూ అమాయక విశ్వాసులను మోసం చేస్తున్నారు.

ఎన్నో శ్రమలు పడి, ఎన్నోసార్లు పరిశుద్ధ గ్రంథం చదివి ఆదికాండం నుండి మలాకీ వరకూ గల పుస్తకములలో మెస్సీయను గూర్చిన ప్రవచనములు వెతికి లిస్ట్‌గా తయారుచేసి విశ్వాసులకు క్రైస్తవ మిషనరీలు అందిస్తుంటే వాటికి తప్పుడు అర్థాలు చెపుతున్నారు మెస్సీయను నమ్మని యూదులు. అపోస్తలులకాలంలోనూ, మెస్సీయ కాలంలోనూ కూడా నీచంగా ప్రవర్తిస్తూ ప్రతీదానికి అడ్డం చెప్పేవారు. యోహాను 8:33, అ॥కార్య 13:45, యూదులు సోదెగాళ్ళై కల్పనాకథలు, మితములేని వంశావళులు, మొ॥గునవి వెంబడించేవారు. అపోస్తలుల బోధకు చాలా వ్యతిరేకమైన రీతిలో ఈ నీచయూదులు ప్రవర్తించారు. తీతు 1:10-16, 1థెస్స 2:14-16 అందువలనే యూదులు యావె ఉగ్రతకు గురి అయ్యారు, అవుతున్నారు, అవుతారు కూడా.

- యషువ ప్రవక్త అని ఒక ప్రక్క ఒప్పుకుంటూ యషువపై నిందలు ప్రకటించుట సాతాను పని కాదంటారా?
- యషువను చాలా నీచంగా మాట్లాడుట అసలు మనిషి అన్నవాడికి ఎవడికైనా తగునా?
- యషువ అంటే యావె రక్షకుడు అని ఒప్పుకుంటూ యావె వేరు యషువ వేరు అని బోధించుట దయ్యపు బోధ కాదా? ఆలోచించండి.

యషువకు-ఆదాముకు, యషువకు-యోసేపుకు, యషువకు-హేబేలుకు, యషువకు-మోషేకు, యషువకు-దావీదుకు, యషువకు-మెల్కిసెదెకుకు, మొ॥గు వారి జీవితంలో జరిగిన సంఘటనలు యషువ జీవితంలో జరగడానికి సాదృశ్యంగా వ్రాయబడిన వాక్యములు ఉన్నాయి. వాటిని లేఖనములలో పరిశీలిస్తే అవి వారి జీవితములో జరిగినవి+యషువ జీవితంలోను జరుగనున్నవి, జరిగినవి. ఈ మోసగాళ్ళైతే వాటిని కేవలం వారి జీవితాలలో జరిగిన వాటికే ముడిపెడుతూ యషువ జీవితంలో జరగలేదని, అవి యషువకు సంబంధించినవి కావని ఋజువుచేయడానికి చాలా ప్రయత్నిస్తుంటారు. ఈ విషయములు (ఈ మోసం) వాక్యమెరిగిన వారు మాత్రం గ్రహిస్తారు గాని వాక్యజ్ఞానం లేనివారు మోసపోతూ ఉంటారు. ఉదా:- కీర్తనలు 2వ అధ్యాయం దావీదు జీవితంలోనూ జరిగి ఉండవచ్చు. కాని ఇది యషువ జీవితానికి సంబంధించిన ప్రవచనమై ఉంది. అ॥కార్య 4:24-31.,మార్కు 3:6, అ॥కార్య 13:33, హెబ్రీ 1:5, 5:5, కుమారుడు అనేసరికి, ఎలోహీంకి కుమారుడు ఉండుట అసంభవము అని ఈ మూర్ఖుల వాదన. సరే! తోరాలోని ఈ వాక్యమును పరిశీలించండి. ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన ఎలోహీం నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును. యెషయా 9:6. ఈ వాక్యం హెబ్రీలో చూద్దామా! **Isa 9:6 For unto us a child <yeled> is born <yalad>, unto us <u>a son <ben></u> is given <nathan>: and the government <misrah> shall be upon his shoulder <sh@kem>: and his name <shem> shall be called <qara'> Wonderful <pele'>, Counsellor <ya`ats>, The mighty <gibbowr> God <'el>, The everlasting <`ad> Father <'ab>, The Prince <sar> of Peace <shalowm>.**

హెబ్రీలో బెన్ అంటే కుమారుడు అని అర్థం. ఈ బెన్ (కుమారుడు) ఎవరు? బెన్ (కుమారుడు) అంటే ఒక్క ఇశ్రాయేలు జనాంగమేనా? యెషయా 9:6లోని ఈ బెన్ (కుమారుడు) ఎవరు? ఇశ్రాయేలు జనాంగాన్ని ఒక్కర్నే బెన్ (కుమారుడు) అని పిలిచాడా? మరి ఈ బెన్ (కుమారుడు) ఎవరు? గనుక ఈ సోదెగాళ్ళ సోదె వ్యాఖ్యానాలు నమ్మి మోసపోకండి. ఇలాంటివి చాలా ఉన్నాయి. వచ్చే సీరియల్స్‌లో చూడండి.

సున్నతి నిత్యనిబంధన అంటూ సోదె చెప్తూ ఉంటారు. అసలు నిత్యనిబంధనలు ఎన్ని ఉన్నవో ఈ అబద్ధ బోధకులను అడగండి. నిత్యము ఉండవలసిన నిబంధనలు అష్షూరు చెరకు, బబులోను చెరకు వెళ్ళినప్పుడు ఏమైనవో అడగండి. (నిత్యనిబంధనల సంగతి వచ్చే సీరియల్స్‌లో చూద్దాం!)

క్రైస్తవ మిషనరీలు ఎంతో కష్టపడి చెప్పిన ప్రవచనాలకు తప్పుడుఅర్థములు, వంకరవ్యాఖ్యానములు వీరు చేస్తున్నారే గాని స్వతహాగా వీరు ఎవ్వరూ ఇంతవరకు మెస్సీయకు సంబంధించిన ప్రవచనములు ఇన్ని ఉన్నవని ఒక లిస్ట్ ఇవ్వలేదు. గనుక ముందు ఆదికాండం నుండి మలాకీ వరకు గల మెస్సీయకు సంబంధించిన ప్రవచనముల లిస్ట్ యివ్వమనండి. వీళ్ళ అసలు రంగు బయటపడిపోతుంది.

అమాయక విశ్వాసులు దగ్గర హెబ్రీ పాండిత్యం అంటూ వారిని మోసగించుచున్న ఈ మోసగాళ్ళు హెబ్రీలో చూపించుచున్న వాటికి సమాధానం చెప్పక మౌనం వహించడానికి గల కారణం ఏమిటి? యెషయా 7:14 అల్మా (పెండ్లి అయిన యువతి) అన్నారు. కాదని ఋజువు చేసాం, రంగుమార్చి బెతుల్లా అన్నారు. దానికి మేము సమాధానం వ్రాసాము. దెబ్బతో చేతులు ఎత్తేసి డిబేట్ అంటున్నారంటే; ఉట్టికి ఎగరలేనివాడు స్వర్గానికి ఎగిరాడన్నట్లు ఉంది. ఒకాయన పస్కా తర్వాత మాట్లాడదాం అన్నాడు. తర్వాత మరళా పెంతెకోస్తు తర్వాత మాట్లాడదాం అన్నాడు. ఇప్పుడు మొత్తానికి సెల్ ఆపుకుని కూర్చున్నాడు. ప్రవచనాలు కావాలి అని అడిగితే పంపించాను. అందుకొని వాటి విషయమే మాట్లాడటం లేదు. ఇంతవరకూ అడిగిన ప్రశ్నకు అతను సమాధానం ఇవ్వక మాట మారుస్తూ వస్తున్నాడు. డిబేట్ అంటే భయమా? అని అడిగాడు. రమ్మను, లేదా మీరు వాళ్ళని తీసుకు రండి అని చెప్పాను. తీసుకొస్తాను, తీసుకోస్తాను అంటూనే ఉన్నాడు. ఇంతవరకూ తీసుకు రాలేదు. ఇకముందుకూడా తీసుకురాడు? ఆధారం లేకుండా ఏదీ నమ్మవద్దని చెప్పాను. నిజమే, నిజమే అంటాడు. ప్రతిదానికీ ప్రూఫ్ అడగమని చెప్పాను. అడుగుతాను, అడుగుతాను అంటాడు, అడగడు, అడగలేదు. నా దగ్గరనుండి మెటీరియల్ మాత్రం తీసుకుంటాడు. వాళ్ళదగ్గరనుండి ఒక్క కాగితం ముక్క ప్రూఫ్ కూడా నాకు పంపలేదు. యెషయా 53:10 హెబ్రీప్రూఫ్ ఇవ్వమని అడిగాను. ఇవ్వలేకపోయాడు. మానవరక్తం ద్వారా పాపం ఎలా పోతుంది? అని అడిగాడు. మేకలయొక్కయు, కోడెలయొక్కయు రక్తం ద్వారా ఇశ్రాయేలీయుల పాపం ఎలాపోతుందో చెప్పమంటే: నాకు తెలియదు అన్నాడు. నీకు ఎవరు బోధిస్తున్నారో వాళ్ళని అడిగి చెప్పమన్నాను. చెప్తాను అన్నాడు ఇంతవరకూ సమాధానం లేదు. ఎప్పుడూ నాకు అబద్ధములు చెప్పని వ్యక్తి, వీళ్ళ సహవాసంతో అబద్ధాలు ఆడటం నేర్చాడు. దీనినిబట్టి అర్థంఅవ్వడంలేదా వీళ్ళు పరిశుద్ధాత్మతో నడిపించడంలేదని? మోసకరమైన ఈ ఆత్మల ద్వారా మోసపోతూ రక్షణను పోగొట్టుకొని అగ్నిగుండానికి సిద్ధమవుతున్నారు. వీళ్ళ దొంగబోధ (యషువ మెస్సీయ కాడు అనునది) మా దగ్గర పనిచెయ్యడంలేదు. ధైర్యంగా దేనికీ వాక్య ప్రకారం సమాధానం చెప్పలేక చెడు ప్రచారం చేస్తున్నారు.

క్రొత్తనిబంధన గ్రంధమును అనగా 27 పుస్తకములను రోమన్ కథోలిక్కులు వ్రాసేసారని అబద్ధములు చెపుతారు. అపోస్తలులు వ్రాసిన లేఖనములను రోమన్ కేథలిక్కులు ఇష్టం వచ్చినట్లు వ్రాసేసారని, అదంతా కల్పిత సోదె అని చెప్పే ఈ మోసకరమైన గుంపు కన్నా నీచమైనది ఈ లోకంలో ఏమైనా ఉందంటారా? పాతనిబంధన అంతా యావె వాక్కు అట, క్రొత్తనిబంధన సోదె అట. విన్నారా! ఈ నీచమైన మాటలు. పాతనిబంధన అంతటిలో యావె వాక్కు ఇదే అనుమాటలు తప్ప, మిగతావన్నీ తీసేస్తే అది ఏమవుతుంది అని అడిగితే నోరు ఎత్తడంలేదు. క్రొత్తనిబంధన కల్పిత సోదె అని చెప్పే ఈ సోదెగాళ్ళు క్రొత్తనిబంధనలో రిఫరెన్సులు ఎందుకు వ్రాస్తున్నారు? ఎందుకు రిఫర్ చేస్తున్నారు? గనుక వీళ్ళంత మాయగాళ్ళు, మోసగాళ్ళు ప్రపంచంలో ఎక్కడా ఉండరు. చెడిపోయిన, రక్షణను పోగొట్టుకొనిన వీరి విషయమై యషువ మెస్సీయ నామమును ధరించినవారు చాలా జాగ్రత్త వహించవలసి ఉంది.

మా ఇంటికి వచ్చిన ఆ వ్యక్తి ఒక ప్రదేశంలో ప్రార్థన చేసి యషువ నామమున అడుగుచున్నాను అన్నాడు. ఇదే విషయం నేను అడిగితే, అవును యషువ అంటే య అంటే యావె, షువ అంటే రక్షకుడు యషువ అంటే యావె రక్షకుడు అన్నాడు. కాని నీవు అనుకున్న ఆ యషువ కాదు అన్నాడు. చూసారా! ఎంత మోళీ మాటో అది. వాస్తవానికి యషువ మెస్సీయ నామం వాళ్ళ దగ్గరకు వెళ్ళినపుడు అలా అంటాడు. పాపం! వాళ్ళేమో యషువ అంటున్నాడు కదా అనుకొని మోసపోతారు. అలా మోసం చేయడానికే యిలాంటి ద్వంద ప్రయోగాలు చేస్తుంటారు. దీన్ని అందరూ కనిపెట్టలేరు. పరిశుద్ధాత్మశక్తి గలవారు మాత్రమే కనిపెడతారు. బైబిలు (39+27=66 పుస్తకములు)పరిశుద్ధాత్మ ప్రేరేపణతో వ్రాయబడినవి. 39 పుస్తకములే లేఖనములు 27 పుస్తకములు కాదు అని ఎవరు బోధించినా అది సాతాను బోధ మాత్రమే. 39 పుస్తకాలలో అర్థం కాని విషయములను పరిశుద్ధాత్మ ప్రేరేపణ ద్వారా అపోస్తలులు వ్రాసారు. 27 పుస్తకాలు 39 పుస్తకాలకు తాళపుచెవి. లేఖనములు సరిగా ఎరుగని యూదులు ఏఏ లేఖనము ఎప్పుడెప్పుడు, ఎక్కడెక్కడ నెరవేరిందో, నెరవేరుతుందో, నెరవేరబోతుందో గ్రహించుకోలేని అంధకారస్థితిలో ఉన్నారు. వారి గ్రహింపు కొరకే 27 పుస్తకములు వ్రాయబడినవి. మెస్సీయ పుట్టేసరికి యూదుల బోధకులందరూ పూర్తి సాతాను అధికారం క్రింద ఉన్నారు. అందుకే వారు మెస్సీయను కనుగొనలేకపోయారు. ఎవరైనా కరెక్టుగా మాట్లాడుతూ ఉంటే వాళ్ళను రకరకాలుగా జమకట్టేవారు (యోహాను 7:45-49) వారి సమాజ మందిరాల్లోనుండి వెలివేసేవారు (యోహాను 9:22, 12:42). యావె ఆలయంతో వ్యాపారం చేయడం, డబ్బులిచ్చి అబద్ధాలు ప్రచారంచేయడం మొ॥గు నీచమైన పనులు చేసేవారు ఆనాటి లేఖనములెరుగని యూదులు, యూదయ జనాంగం. నేడు మన మధ్య ఉన్న వీళ్ళ స్థితి కూడా అదే:

ఇంటర్‌నెట్‌లో ఒక యూదుడు యెషయా 7:14 కన్యక గర్భం ధరించడం విగ్రహసంబంధమైన విశ్వాసం అన్నాడు. మంచిది - అలాగైతే ఒక మనిషి తిమింగళం కడుపులోని వెళ్ళిపోయి 72 గంటలు ఉండి మరలా బయటకు రావడం? 90 సం॥రాల శారా గర్భం ధరించడం, గాడిద మానవ స్వరంతో మాట్లాడటం, దుప్పటి దెబ్బతో నది పాయలవ్వడం, చిన్నబుడ్డిలో నూనె ఎన్నో పాత్రలలో నిండడం, రోజురోజుకి పిండి రావడం మొ॥గు తోరాలో వ్రాయబడిన అద్భుతాలన్నీ విగ్రహసంబంధమైనవని ఎవరైనా అంటే నీ సమాధానమేమిటని అడిగితే............రిప్లై లేదు. ఈ తప్పుడు బోధను బోధించే మోసగాళ్ళకు తిరిగి అడిగే వారులేక పిచ్చి పిచ్చి వ్యాఖ్యానములు చేస్తున్నారు. గనుక వాళ్ళ అబద్ధాలు నమ్మి మోసపోకండి.

ఈ అబద్ధ బోధకుల మోసమును గుర్తించడానికి మేము వారికొరకే ప్రత్యేకంగా ఒక వెబ్‌సైట్‌ను పెట్టాము. <u>www.yahshuaismessiah.hd1.in</u> దానిలో 50కి పైగా వ్యాసములు ఉంచాము. వాటిని జాగ్రత్తగా చదివి ఈ మోసగాళ్ళ బారినుండి బయటపడండి. మీకేమైనా అనుమానములు, సందేహములు ప్రశ్నలు ఉంటే మాకు పంపండి. వాటికి సమాధానం కూడా వెబ్‌సైట్లో పొందుపరుస్తాము. అందరికీ షలోం.

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved